## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 203 ఆదివారం, ఫిబ్రవరి 23, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# కుప్పకూలిన సొరంగం



- శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో ప్రమాదం
- నీటి ఊట పెరగడంతో కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయి.. భారీ శబ్దంతో కూలిపడిన పైకప్పు
- 50 మంది కార్మికులు సురక్షితంగా బయటకు.. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు లోపలే..
- హుటాహుటిన సహాయక చర్యలు.. శిథిలాలు, బురదతో తీవ్ర ఇబ్బంది
- టన్నెల్‌లో నీటిని, బురదను తొలగిస్తున్నామన్న మంత్రి ఉత్తమ్
- ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. ఉన్నత స్థాయి సమీక్ష.. సహాయక చర్యలు వేగిరం చేయాలని ఆదేశం
- సీఎంకు మోదీ ఫోన్.. ప్రమాదంపై ఆరా

నాగర్‌కర్నూల్/ హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది. ఘటన విషయం తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు టన్నెల్ వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మరోవైపు సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదంపై ఆరా తీశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

**ఇటీవలే పనులు పునః ప్రారంభమై...**

శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను తరలించే 'ఎస్‌ఎల్‌బీసీ' ప్రాజెక్టులో భాగంగా భారీ సొరంగం నిర్మిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వైపు (టన్నెల్ ఇన్‌లెట్) నుంచి టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్)తో ఈ తవ్వకం కొనసాగుతోంది. కొంతకాలం కింద టీబీఎం బేరింగ్ చెడిపోగా పనులు నిలిచిపోయాయి. ఇటీవలే అమెరికా నుంచి పరికరాలు తెప్పించి మరమ్మతు చేశారు. నాలుగైదు రోజుల కిందే పనులను పునః ప్రారంభించారు. ప్రస్తుతం సొరంగం లోపల 14వ కిలోమీటర్ వద్ద పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం టన్నెల్ ఇన్‌లెట్ నుంచి 14 కిలోమీటర్ పాయింట్ వద్దకు ప్రాజెక్టు ఇంజనీర్లు, మెషీన్ ఆపరేటర్లు, కార్మికులు చేరుకున్నారు.

**నీటి ఊట పెరిగి.. కాంక్రీట్ సెగ్మెంట్ ఊడిపోయి..**

ఉదయం 8.30 గంటల సమయంలో టన్నెల్‌లో నీటి ఊట పెరిగింది. దీనితో మట్టి వదులుగా మారి.. సొరంగం గోడలకు రక్షణగా లేర్పాటు చేసిన రాక్‌బోల్ట్, కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయాయి. పైకప్పు నుంచి మట్టి, రాళ్లు కుప్పకూలాయి. ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించడంతో.. టీబీఎం మెషీన్‌కు ఇవతలి వైపున్న 50 మంది వరకు కార్మికులు సొరంగం నుంచి బయటికి పరుగులు తీశారు. మెషీన్‌కు అవతలి వైపున్న 8 మంది

(మిగతా 2వ పేజీలో)

## బీసీలపై పెద్ద కుట్ర

### బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ ఫైర్



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ బీసీ నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి.. ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశాం" అని రేవంత్ చెప్పారు. "కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారు. కానీ మేము అలా చేయలేదు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశాం. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే. ఎస్సీల్లో 56 కులాలు ఉంటే 86 కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారు. మేము చేసిన సర్వేను కొందరు

(మిగతా 2వ పేజీలో)

## ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... జగన్ హాజరయ్యే అవకాశం!

- మరో రెండ్రోజుల్లో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం
- అసెంబ్లీకి ఒకరోజు వచ్చి వెళ్లిపోయే ఆలోచనలో జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలు





## అట్లాస్ నివేదిక ఇచ్చిన భట్టికి ధన్యవాదాలు

::: రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు



## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా: కిషన్‌రెడ్డి

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మద్దతు ప్రకటించిన జనసేన

ఒకే మాట మీద నిలవాలని పార్టీ శ్రేణులకు సూచన



శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పాకాలపాటి రఘువర్మకు మద్దతు ఇస్తున్నట్టు జనసేన పార్టీ హైకమాండ్ నేడు ప్రకటించింది. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)



## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా ఆర్బీఐ మాజీ గవర్నర్

# కుప్పకూలిన సొరంగం

మాత్రం మట్టి, రాళ్లు, శిథిలాల వెనుక చిక్కుకుపోయారు. టన్నెల్‌లో సుమారు 200 మీటర్ల వరకు పైకప్పు శిథిలాలు కూలినట్టు సమాచారం.

వేగంగా సహాయక చర్యలు చేపట్టినా...: సొరంగం పైకప్పు కూలిన విషయం తెలిసిన వెంటనే.. లోపల చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పైకప్పు కూలిపడటంతో జనరేటర్ వైర్లు తెగిపోవడంతో సొరంగం మొత్తం అంధకారం ఆవహించింది. పైగా 14 కిలోమీటర్ల లోపల ఘటన జరగడం, నీటి ఊట ఉధృతి పెరగడం, శిథిలాలు, బురదతో నిండిపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఈ సొరంగానికి ఇన్‌లెట్ తప్ప ఎక్కడా ఆడిట్ టన్నెళ్లు, ఎస్కేప్ టన్నెళ్లు లేవు. దీనితో ఒక్క మార్గం నుంచే లోపలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. శనివారం సాయంత్రానికి సుమారు 150 మంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, సింగరేణి రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆదివారం ఉదయానికి ఆర్మీ బృందాలు సైతం చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొననున్నాయి.

### ఘటనా స్థలికి చేరుకున్న మంత్రులు

సొరంగం ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. సహాయక చర్యలను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తదితరులు క్షేత్రస్థాయిలో రెస్క్యూ ఆపరేషన్ పనులను పర్యవేక్షిస్తున్నారు.

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కిషన్‌రెడ్డి ఫోన్

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. ఎన్డీఆర్ఎఫ్ బలగాలను పంపించాలని, కేంద్రం నుంచి అన్నిరకాల సహాయం అందించాలని కోరారు. అమిత్ షా సానుకూలంగా స్పందించారని.. హైదరాబాద్ నుంచి ఒకటి, విజయవాడ నుంచి 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రమాద స్థలానికి పంపారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇక సొరంగం ప్రమాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

### శరవేగంగా సహాయక చర్యలు: సీఎం రేవంత్

సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యల ను వేగవంతం



చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించా రు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితిని తనకు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఇక ఈ అంశంపై శనివారం రాత్రి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్షించారు. ప్రమాదం ఘటన, సహాయక చర్యల పరిస్థితి, ఇతర అంశాలను సీఎంకు మంత్రి ఉత్తమ్ వివరించారు.

### పూర్తి సహకారం అందిస్తాం: ప్రధాని మోదీ

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. శనివారం సాయంత్రం ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ప్రమాదంపై ఆరా తీశారు. సొరంగంలో 8 మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టామని సీఎం రేవంత్ వివరించారు. దీనితో కేంద్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సహాయక చర్యల కోసం సత్వరమే ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని మోదీ హామీ ఇచ్చారు.






# బీసీలపై పెద్ద కుట్ర

తప్పుపడుతున్నారు. ఎక్కడ తప్పు ఉందో చెప్పండి. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుల్లో కేసులు వేసి కులగణన ప్రక్రియను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంటుంది. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశాం మోదీ బీసీ అని చెప్పుకుంటారు. 2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలి. బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టండి. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని బయట పెట్టడం లేదు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుంది. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు నమోదు చేసుకోలేదు. 50 శాతం ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్ల భయం. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదు. కేసిఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే మేము ఐదు కేటగిరీల్లో వివరాలు తీశాం" అని రేవంత్ పేర్కొన్నారు. "తప్పుడు లెక్కలు అని తప్పుడు మాట్లాడొద్దు. ఎక్కడ తప్పు జరిగిందో చెప్పండి. మేము పారదర్శకంగా సర్వే చేశాం. ఇది చరిత్రలో నిలిచి పోతుంది. మేము చేసిన సర్వే దేశానికే ఆదర్శం. సర్వే లెక్కలు బయట పెట్టొద్దని నా మీద కొందరు ఒత్తిడి కూడా తెచ్చారు. అయినా నేను పట్టించుకోలేదు. మన లెక్కలు తప్పని కొందరు తప్పుడు ప్రచారం చేస్తే మన వాళ్ళు మౌనంగా ఉండటం సరికాదు. రాహుల్ గాంధీ బీసీ కులగణనకు డిమాండ్ చేస్తే మోదీకి నష్టం. మోదీ పదవి పోతే బండి సంజయ్, కిషన్ రెడ్డి పదవులు పోతాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డి సర్వే తప్పు అనడం కాదు. ఎక్కడ తప్పు ఉందో చూపించండి. ఇదంతా బీసీలపై జరుగుతున్న పెద్ద కుట్ర. సర్వే లెక్కల ప్రకారం ఎలా న్యాయం చేయాలని నేను ఆలోచిస్తున్నా" సెకండ్ ఫేజ్ సర్వే పూర్తి అయిన తర్వాత దీనికి చట్టబద్ధత కల్పిస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జనాభా లెక్కలలోనే లేరు. వారి ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టండి. లెక్కలు చెప్పకుండా ఫామ్ హౌస్ లో పన్నోడు మంచోడు. మీ లెక్కలు తీసిన నేను మంచోడిని కాదా. మీరు కూడా నన్ను విలన్‌గా చూస్తే ఎలా?. అసెంబ్లీలో సర్వేకు చట్టబద్ధత కల్పించే వరకే నా బాధ్యత.. దాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇక బీసీల మీదే ఉంది. బీజేపీకి నా డిమాండ్. కేంద్రం చేసే జనగణనలో కుల గణన చేయండి. నేను చెప్పిన లెక్కలు తప్పని తేల్చండి. మార్చి 10 వరకు అన్ని కుల సంఘాల సమావేశాలు పెట్టుకోండి. తీర్మానాలు చేయండి. బీసీల లెక్కలు మోదీ వద్దంటున్నారు కాబట్టే.. బండి సంజయ్ వద్దు అంటున్నారు. "మనం చేసిన సర్వేకు ప్రజామోదం కూడా ముఖ్యం. అన్ని సామాజిక వర్గాల సమావేశాలు పెట్టీ తీర్మానాలు చేయండి. యూనివర్సిటీల్లో విద్యార్థులు సెమినార్ లు నిర్వహించండి. బలహీన వర్గాలకు ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్, ఇదే బైబిల్. ఇంతకంటే మించిన పాలసీ డాక్యుమెంట్ ఏది లేదు." అని రేవంత్ పేర్కొన్నారు.


# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మద్దతు ప్రకటించిన జనసేన

పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం ఏ విధంగా జనసేన అండగా నిలుస్తుందో... ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఒకే మాట మీద నిలవాలని పవన్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇవాళ జనసేన రాజకీయ వ్యవహారాల చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రదర్శించిన స్ఫూర్తినే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కనబర్చాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. ఏపీలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... జగన్ హాజరయ్యే అవకాశం!

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24 నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున రాష్ట్ర గవర్నర్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. బీఏసీ సమావేశం అనంతరం, ఈసారి అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న అంశంపై స్పష్టత రానుంది. కాగా, ఈసారి వైసీపీ అధినేత జగన్ తో పాటు, ఆ పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి హాజరవుతారని తెలుస్తోంది. ఎందుకంటే... వరుసగా 60 పనిదినాల పాటు అసెంబ్లీకి హాజరుకాకపోతే, సదరు ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని ఇటీవలే ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఓ ప్రెస్ మీట్ లో చెప్పారు. ఆ లెక్కన జగన్ కు అనర్హత ముప్పు పొంచి ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో, శాసనసభ సభ్యత్వాలు రద్దయ్యే ప్రమాదం ఉండడంతో... జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు ఒక రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరై వెళ్లిపోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

# ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా ఆర్బీఐ మాజీ గవర్నర్



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మాజీ గవర్నర్ శక్తికాంత్ దాస్ నియమితులయ్యారు. శక్తికాంత్ దాస్.. ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక?ట్రరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసింది., ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే పికె మిశ్రా సెప్టెంబర్ 11, 2019 నుండి ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ గా సేవలందించిన శక్తికాంత్ దాస్.. గతేడాది డిసెంబర్ రెండో వారంలో తన పదవికి వీడ్కోలు పలికారు. 2018 నుంచి ఆయన ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా వైదొలిన క్రమంలో ఆ బాధ్యతల్ని శక్తికాంత్ దాస్ చేపట్టారు. 1980 తమిళనాడు క్యాడర్ కు ఐఏఎస్ అధికారి అయిన శక్తికాంత్ దాస్.. ఢిల్లీ సెయింట్ స్టెఫెన్స్ కాలేజ్ నుంచి మాస్టర్ డిగ్రీ చేశారు. అనంతరం బర్మింగమ్ యూనివర్శిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీజీ పూర్తి చేశారు. 2016లో మోదీ ప్రభుత్వం ' పెద్ద నోట్ల రద్దు' చేస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంలో ఆయన ఎకానామిక్ అఫైర్స్ సెక్రటరీగా ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను, నిరుద్యోగులను ఎప్పుడూ గౌరవిస్తుంది - చింతలపూడి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 22

చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్,ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ల ఆదేశాల మేరకు చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో చింతలపూడిలోని హైస్కూల్స్, ప్రవేట్ డిగ్రీ కాలేజీలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ కాలేజీ లలో ఉన్న పట్టబద్రులను కలిసి ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాభత్తుల రాజశేఖరంకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలన కోరారుకూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు ఉపాధ్యాయులు మద్దతుగా నిలవాలని మంచి వ్యక్తిని శాసనమండలిలోకి పంపితే ప్రజలకు మేలు జరుగుతుందని టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం పేర్కొన్నారు.ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, లెక్చరర్స్ కలిసి కూటమి పార్టీల తరపున ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలిపించాలని అనీష్ కోరారు. వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కనీసం జీతాలు కూడా ఒకటో తేదీకి అందించలేక పోయిందని ఆయన అన్నారు. జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి తూము విజయకుమార్, నియోజకవర్గ నాయకులు డా.మారుమూడి థామస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులకు విధులను కేటాయించిన పరిస్థితి ఉండేదని,యాప్ లతో ఉపాధ్యాయులను ఉక్కిరి బిక్కిరి చేసేవారని, పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత బాధ్యత కూడా వారిపై పెట్టి చులకనగా చూసేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులను గౌరవిస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గుమ్మిశెట్టి భారతి, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు పొదిలి రాయప్ప, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గడిదేసి ఏసు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టోకూరి ఏబు, నాయకులు గంట నాగభూషణం తదితరులు పాల్గొన్నారు




## డాక్టరేట్ అందుకున్న సూరం దేవేష్ రెడ్డి..

రామాపురం ఫిబ్రవరి,22(జనసముద్రం న్యూస్)

రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం కొత్తపల్లికి చెందిన సూరం వెంకటసుబ్బారెడ్డి సూరం నాగభూషణమ్మ నల్లగుట్టపల్లి ఎంపీటీసీ కుమారుడు ఎంబిబిఎస్ పూర్తి అయ్యి డాక్టరేట్ సర్టిఫికెట్ పొందారు.తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు . ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు




## ఆంధ్ర పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, విజయవాడ ఏపీలో తమ ఆదేశాలను లెక్క చేయట్లేదంటూ పోలీసులపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తులపై కేసులు పెట్టడం, వారిని కొట్టడం, లోపలేయడం తప్ప మీరేం చేస్తున్నారంటూ మండిపడింది. కేసులు పెట్టి లోపలేస్తున్నారే తప్ప, ఏ కేసులోనూ దర్యాప్తు చేయడం లేదని ఫైరయ్యింది. ఇలాంటి తీరును తాము సహించబోమని హైకోర్ట్ హెచ్చరించింది. ఓ పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ పోలీసుల తీరుపై హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

# 30 పడకల ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్



కొత్త చెరువు,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 22:-కొత్తచెరువు మండల కేంద్రంలో నూతంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పరిశీలించారు.నడుస్తున్న ఆస్పత్రి భవనాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించి నిర్మాణ నాణ్యతలు పరిశీలించారు.ఆస్పత్రి నిర్మాణం ఎందుకు ఆలస్యంగా నడుస్తుందని కాంట్రాక్టర్ రాజశేఖర్తో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆరా తీశారు.మిగిలిన పనులు త్వర తగితన పూర్తి చేసి బిల్డింగును స్వాధీనం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.అదేవిధంగా అక్కడ ఆసుపత్రిలో గదులను పరిశీలించారు.ఆస్పత్రిలో పైకప్పు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుకుందని దీని వల్ల బిల్డింగ్ వర్షానికి కారుతోందని డాక్టర్ ఆశ్వర్త నారాయణ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.తప్పకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వైద్యాధికారుల కు ఆదేశించారు.ఆసుపత్రి చుట్టూ ప్రక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల టిడిపి నాయకులు,వలిపి శ్రీనివాసులు,సాలక్క గారి శ్రీనివాసులు,సామకోటి ఆదినారాయణ,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్,మండల జనసేన అధ్యక్షుడు పూల శివప్రసాద్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లుశివ,రమేష్ రెడ్డి, మహిళ నాయకురాలు రాధమ్మ ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.



## నివాళ్ళర్పించిన వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ నాగురు ఈశ్వర్

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 ( పామిడి ) పామిడి పట్టణంలో ఉన్న 4వ వార్డు లోని అంబేద్కర్ కాలనీకి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త రామాంజినేయులు వారి అమ్మ మరణించిన సంగతి తెలుసుకొని వైస్సార్సీపీ టౌన్ కన్వీనర్ నాగురు ఈశ్వర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్య క్రియలకి 5.000 వేలు రూపాయలు ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు,సూరి, శివ హాజరై వైసీపీ పార్టీ కార్యకర్తలకి ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తాం

### బుక్క పట్నం చెరువులోకి 1 లక్షా 63 వేలు చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



బుక్కపట్నం,జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 22:-

చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కొత్తచెరువు మండలంలోని బుక్కపట్నం చెరువులోకి 1లక్షా 63 వేల చేప పిల్లలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చెరువులోకి వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే రెండోవ అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువుకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు నింపితే చుట్టుపక్కల ప్రాంతాల్లోని సుమారు 12వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు.ఈ చెరువు విస్తీర్ణం 2200 కిలోమీటర్ల ఉంటుందని తెలిపారు.ఈ చెరువు పూర్తిగా నింపితే, అందులో ఉన్న చేపల వేటతో ఉపాధి పొందుతున్న మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతేకాకుండా చేపల ఉత్పత్తియే కాకుండా చేపల ఎగుమత్తుతో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు.మత్స్యకారులు తమ కుటుంబాలను పోషించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు,రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు,సామకోటీ ఆదినారాయణ,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్,పూల శివ బుక్కపట్నం టిడిపి పట్టణ కన్వీనర్ వెంకట్రాముడు, రాధమ్మ,భాగ్య,స్టోర్ డీలర్ మంజు సుధీర్,కిరన్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, కారంపూడి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం నిర్వహణకు ఈ వారం దాతలుగా పంగులూరి రామారావు ధర్మపత్ని శ్రీ లక్ష్మీ ప్రభ, వద్దుల. ఏడుకొండలు ధర్మపత్ని సుజాత కుమార్తె కావ్య శ్రీ, కొత్త బ్రహ్మేశ్వర రావు ధర్మపత్ని ఉషారాణి, కల్లుట్ల అమర్నాథ్ ధర్మపత్ని వెంకటలక్ష్మి, సూరే రామిరెడ్డి ధర్మపత్ని కోటేశ్వరి, అన్నపురెడ్డి సీనమ్మ జ్ఞాపకార్థం, యక్కల వెంకట్రావమ్మ జ్ఞాపకార్థం విరి సహకారంతో నిర్వహించడం జరిగినది ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి,మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, కందుకూరి దేవి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ప్రమీల, చీతిరాల. కృష్ణకుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, కోటా సుజాత, చింత సుశీల, చింత రేణుక, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పుల్లరి యోధుడు కన్నెగంటి హనుమంతుకి ఎమ్మెల్యే జూలకంటి ఘన నివాళి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, దుర్గి మండలం.

పుల్లరి యోధుడు కన్నెగంటి హనుమంతు 103వ వర్ధంతి సందర్భంగా దుర్గి మండల కేంద్రంలోని కోలగుట్ల గ్రామంలో గల కన్నెగంటి హనుమంతు విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ పాలకులు విధించిన పుల్లరి పన్నును వ్యతిరేకించి వారి తూటాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు అని కొనియాడారు. ఆయన చూపించిన తెగువ, పోరాట పటిమ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గి మండలంలో ఎమ్మెల్యే జూలకంటి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, దుర్గి మండలం.

ఈనెల 27వ తేదీన జరగనున్న ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని శనివారం దుర్గి మండలంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాలలో పనిచేస్తున్న పట్టభద్రులను ఆయన కలసి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మండల కేంద్రంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి ప్రభుత్వం రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతు తెలపాలని కోరారు. ఈ ప్రచారం లో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి "డయల్ యువర్ డీపీవో " కార్యక్రమం ను ప్రవేశ పెట్టిన జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 22:-జిల్లా లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకునేందుకు "డయల్ యువర్ డీపీవో"కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ కార్యక్రమాన్ని మొదటిసారిగా జిల్లా ఎస్పీ చేపట్టారు.ప్రతి నెలకు రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుతుందని, సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయం లో వారికి పెండింగ్ ఉన్న సమస్యలు గురించి ఫిర్యాదు చేయవచ్చని,సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదులకు 15 రోజుల లోపు పరిష్కారం చూపబడుతుందని పేర్కొన్నారు.సిబ్బంది జీత భత్యాలు,సరెండర్ లీవ్స్,ఈ ఎల్ ఎస్,మెడికల్ సెలవులు,హెచ్ ఆర్ ఏ లు,ఇంక్రిమెంట్లు వంటి సమస్యలను " వాట్స్ యాప్ మెసేజ్ " ద్వారా కూడా పంపవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏ వో సుజాత,సూపర్డెంట్లు సరస్వతి, మల్లికార్జున, సూర్యతేజ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అండ.

### - నడవలేని వృద్ధురాలు మహమ్మదాబి కి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లక్ష రూపాయల చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 22:నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద దిక్కుగా ఉంటారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని జానకీ కళ్యాణ మండపం వెనుకవైపు ఉన్న ఉప్పు కాజా హుస్సేన్ సతీమణి మహమ్మదాబి అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి ఇంటికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా వెళ్ళారు.ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన నిరుపేదలకు ఆసుపత్రిలో అయినా ఖర్చులను ప్రభుత్వం కొంత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు అబ్దుల్ హుస్సేన్ పుట్టపర్తి టిడిపి నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచనన లేకుండా కృషి...

### వైఎస్ఆర్ సిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్



రాయచోటి ఫిబ్రవరి,22(జనసముద్రం న్యూస్)వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా సిబ్యాల విజయభాస్కర్ నియామకం జరిగింది. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , కడప మేయర్ సురేష్ బాబు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ రాయచోటి నియోజకవర్గం నాయకులకు శిబ్యాల విజయ భాస్కర్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రాష్ట్రం లోని బీసీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, బిసి వర్గాలను పార్టీపై ఆకర్షితులను చేస్తానని, పార్టీని తిరిగి అధికారంలోకి రప్పించేందుకు రాజీలేని పోరాటం చేస్తానని విజయభాస్కర్ తెలిపారు..




## పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

### మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం లో శనివారం మద్దిరేవుల ఈడిగపల్లె నందు గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని క్లాప్ మిత్రకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం వలన గ్రామం పరిశుభ్రత గా ఉంచడంతో పాటు చెత్త నుండి సంపద సృష్టి చేయవచ్చని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజూ గ్రామ పంచాయతీలోని 14 పల్లెలలో నుంచి ఉదయం పూట చెత్త సేకరణ జరగాలనీ దీని ద్వారా ప్రతి ఊరు పారిశుధ్యం తో పాటు ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి చెత్తనుండి వర్మీ కంపోస్టు ఎరువు తయారీ చేసేందుకు ఎస్ డబ్ల్యూ పి సి నందు సర్వం సిద్ధం చేశామని గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ తెలిపారు. చెత్తసేకరణ చేస్తున్నందున గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తుమ్మల వంశీ కృష్ణ , క్లాప్ మిత్రాలు సచివాలయం సిబ్బంది తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికతో ముందుకు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ...ఎమ్మెల్యే రాము ప్రచారం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 22.

రాష్ట్ర భవిష్యత్తు గురించి పట్టభద్రులందరూ ఆలోచించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సత్యనారాయణపురంలోని సిద్ధార్థ కళాశాల మరియు వార్డులోని పట్టభద్రుల ఇళ్లకు వెళుతూ ఎమ్మెల్యే రాము శనివారం ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపల్ చోడవరపు విజయ్ కుమార్, కె.వి. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ కొమ్ము వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యా యులు, పట్టభద్రుల్ని కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించారన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. మరో వైపు రాష్ట్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా నిలవాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వార్డు అధ్యక్షులు కృష్ణారావు, పలువురు టిడిపి నాయకులు రాము వెంట ప్రచారంలో పాల్గొన్నారు.



# విజయవంతంగా పూర్తయిన క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, ఫిబ్రవరి:22

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు వైద్య పరీక్షలు మరియు ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం జరపడం జరిగినది. బలభద్రపురం గ్రామం మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డవారు చాలామంది ఉన్నారు.ఈ విషయమై గ్రామ పెద్దలు, నాయకులు, యువత గ్రామ పంచాయతీ వారు సహకారంతోకాకినాడ " ట్రినిటీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారు ఆధ్వర్యంలో డాక్టర్స్ తోట అజయ్, డాక్టర బద్దుల దుర్గాప్రసాద్, డాక్టర్ మోహన్ విజయ్ రోగుల ను పరీక్షలు చేసి మెడిసిన్ ఇచ్చి మరియు బ్లడ్ శాంపిల్ తీసుకోవడం జరిగింది. నల్లమిల్లి బుచ్చిరెడ్డి పర్యవేక్షణలో బలభద్రపురం దేవిసెంటర్, మిల్లు సోమిరెడ్డి కాంప్లెక్స్ వెనుక,రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహించడం జరిగింది.సీనియర్ జర్నలిస్ట్ బిక్కవోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో బలభద్రపురం ప్రజలు, పెద్ద లు, నాయకులు పంచాయతీ వారు దాతలు పడాల సూరారెడ్డి (బరం పురం ) కొవ్వూరి సతీష్ రెడ్డి(కోట సతీష్) సబ్బేళ్ల పురుషోత్తమరెడ్డి, ద్వారం పూడి దుర్గారెడ్డి(రాముగారి మేనల్లుడు) గురుభవాని కృష్ణారెడ్డి గారి అబ్బాయి శంకర్ ఆర్థిక సహకారం తో ఈ క్యాంప్ నందు .డాక్టర్స్ రోగులను పరీక్షించి క్యాన్సర్ కి సంబందించిన, అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేసి మందులు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సదా అవకాశాన్ని బలబద్రపురం మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ బుంగ రామారావు పంచాయతీ సెక్రటరీ సంజీవ్ రెడ్డి వైస్సార్సీపీ నాయకులు గుబ్బల లాజర్ బాబు గ్రామ నాయకులు, ప్రజలు, పెద్ద లు, పాల్గొన్నారు.



# నలంద హైస్కూల్ నందు మానవతా తరపున విద్యార్థులకు నైతిక విలువల పై అవగాహన

### విద్యార్థులు మంచి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి – ఎస్సై రవీంద్రబాబు







లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 నలంద హైస్కూల్ లో విద్యార్థులకు నైతిక విలువలపైన అవగాహన కార్యక్రమం మానవతా అధ్యక్షులు షఫీ. నాయక్ అధ్యక్షతన జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి అవగాహనతో మంచి విద్యనభ్యశించి చెడువ్యసనాలకు బానిసలు కాకుండ ఉన్నతమైన గమ్యం చేరుకోవాలని తెలియజేసారు.చైర్మన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతు మానవతా చేసే కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేసారు. చివరగా రక్తదాత కె. పక్కిరయ్య విద్యార్థులతో నైతిక విలువల పైన ప్రతిజ్ఞ చేపించారు. పదవ తరగతి విద్యార్థులకు మంచి ప్రతిభ కనబరిచి నందుకుగాను ఎస్సై రవీంద్ర బాబు గారి చేతుల మీదుగా మొదటి,రెండవ,మూడవ బహుమ తులుగా సర్టిఫికెట్స్ మరియు నగదు అందజేశారు. మానవత సభ్యులు సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు ను దుస్సాలువ,పూలదండతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం , సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు అధ్యక్షుడు షఫీ నాయక్ , కన్వీనర్ ఆరే శివయ్య , రక్తదాత పకీరయ్య నలంద డైరెక్టర్స్ కె. వి. రమణ, యమ్. రమణ నలంద విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.

# ఈ నెల 24 న రైతుల ఖాతాలోకి రూ 2 వేలు :భాజపా జిల్లా నాయకులు జయరాం.

కదిరి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 22:-ఫిబ్రవరి 24వ తేదీన కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారని భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు మాట్లాడుతూ వ్యవసాయం చేసే పేద మధ్యతరగతికి చెందిన రైతులు ఆర్థికంగా కుంగిపోకుండా పెట్టుబడి సాయం అందించే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం 2019లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారని ఇప్పటికే 18 విడతలుగా పార్టీలకు,కులాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన ఘనత కేవలం ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని 19వ విడత నిధులను విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుతం సిద్ధమైన సంగతి తెలిసిందేనన్నారు,ఈ విడతలో భాగంగా అర్హులైన రైతుల ఖాతాల్లో రూ 2000 జమ అవనున్నాయని అదే విధంగా ఫిబ్రవరి 24వ తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రధాని నరేంద్ర మోదీ బీహార్‌లోని భాగల్పూర్‌కు చెందిన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన డబ్బులను జమ చేస్తారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 18 విడతలు నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందేనని,9 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో రూ 20,000 కోట్లు బదిలీ చేయడం జరిగిందన్నారు.ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ 6,000 ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.అయితే,ఈ మొత్తాన్ని మూడు విడతలుగా రూ 2000 చొప్పున అందజేస్తోంది కేంద్ర ప్రభుత్వం.అయితే పీఎం కిసాన్ సమ్మాన్ కింద రిజిస్టర్ చేసుకున్న రైతులకు ఈకే వై సి తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపిందన్నారు.ఈ కేవైసీపీ జత చేయనివారు.ఈ పోర్టల్‌లో ఓటీపీ ఆధారిత ఈ-కేవైసీపీ చేసుకోవచ్చని (లేదా) బయోమెట్రిక్ ఆధారిత ఈ- కేవైసీపీ కోసం సమీప సీఎస్‌సీ కేంద్రాలను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.





## ఎన్డీఏ కూటమీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిద్దాం..

లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 శాసనమండలిలో నిరుద్యోగుల గొంతు కుగా పట్టభద్రుల ఎన్డీఏ కూటమీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఆశన్నగూడెం గ్రామ టిడిపి నాయకులు మామిళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, సమస్యలపై పోరాడి పరిష్కారం చేయగల రాజశేఖర్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు కరపత్రాలు పంచుతూ నాయకులతో కలసి గ్రామం లో ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు




## ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22( పామిడి )పామిడి మండలంలోని ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరముకు గాను, 6 తరగతి ప్రవేశాల కొరకు ప్రకటన వెలువడింది. అర్హులైన విద్యార్థులు ఈనెల 24 నుండి మార్చి 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొనవచ్చును. ఏదేని ఇంటర్నెట్ సెంటర్లో ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలెను.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20 న స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. అనంతపురం డిఇఓ చెప్పడం జరిగింది. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పామిడి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ చెప్పారు.

# నలంద విద్యానికేతన్ నందు సిల్వర్ జూబ్లీ(25) వార్షికోత్సవం, వీడ్కోలు రోజు సమావేశం

### ముఖ్యఅతిథిగా ఎస్ఐ రవీంద్రబాబు







లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 లక్కిరెడ్డిపల్లి లోని నలంద విద్యానికేతన్ హైస్కూల్ నందు శనివారం పాఠశాల25 వ ( సిల్వర్ జూబ్లీ) వార్షికోత్సవంతో పాటు 9,10 తరగతులకు వీడ్కోలు రోజు కార్యక్రమాన్ని ఘనంగా స్కూల్ యాజమాన్యం నిర్వహించారు ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎస్ఐ రవీంద్రబాబు మాట్లాడుతూ పిల్లలు నైతిక విలువలు కలిగిన విద్యను అభ్యసించాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి మార్గంలో నడవాలని, ముఖ్యంగా ఈ వయసులో చెడు అలవాట్లకు లోన్ అవుతారని అలా చేస్తే జీవితాలు పాడైతాయని తెలియజేశాడు బాగా చదువుకుంటే మాలాగా పోలీసులవచ్చు, మీ సార్ వాళ్ళ లాగా ఉపాధ్యాయులవచ్చు, లాయర్లు, డాక్టర్లు కూడా కావచ్చు అని తెలియజేశాడుస్కూల్ కరస్పాండెంట్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మాట్లాడుతూ స్కూల్ స్థాపించి25 సంవత్సరా లు ( సిల్వర్ జూబ్లీ) అయిన సందర్భంగా మా స్కూల్లో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు , మా పాఠశాల నుండి బయటకు వెళ్లి ప్రయోజకులైన విద్యార్థులకు, మా స్కూల్లో చదువుకున్న, చదివిస్తున్న తల్లిదండ్రులకు మా స్కూల్ తరఫున 25 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నాడు అలాగే 10వ తరగతి పిల్లలు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరాడు విద్యతోపాటు సత్ప్రవర్తన కలిగి ఉండి మీరు చేరిన విద్యాసంస్థలకు, మీ తల్లిదండ్రులకు, మన స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించాడు 9వ తరగతి పిల్లలు పది వాళ్ళను ఆదర్శంగా తీసుకుని వాళ్లు ఏ విధంగా అయితే చదువులో మంచి మార్కులతో పాటు పెద్దలతో, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో, గౌరవంగా మెలిగారో అలాగే మీరు కూడా ఉంటారని ఆశిస్తున్నాను అన్నాడు చదువు అనేది గౌరవాన్ని తెస్తుందని, మంచి ప్రవర్తన ఇస్తుందని, జీవితంలో బ్రతకడానికి ఎన్నో దారులు చూపిస్తుందని, అందువల్ల మీరందరూ కష్టపడి చదివి మంచి భవిష్యత్తును ఆహ్వానించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నాడు డైరెక్టర్ ఎం రమణ మాట్లాడుతూ స్కూల్ స్థాపించి అప్పుడే 25 సంవత్సరాల అయిందంటే నమ్మలేకపోతున్నానని రాత్రింబవళ్లు పిల్లలతోనే ఉండడం వలన సమయం అనేది చానా తొందరగా గడిచిపోయిందని తెలియజేశాడు మన స్కూల్ నుండి 25 బ్యాచులు బయటికి వెళ్లి వారిలో ఎంతోమంది ప్రయోజకులై వారు కనిపించి మేము పలానా స్థాయిలో ఉన్నాము అంటే మాకు ఎంతగానో సంతోషంగా ఉంటుంది అని తెలియజేశాడు మన స్కూలు పిల్లలు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండా లని చెప్పాడు మధ్యాహ్నం స్కూల్ లోనే పిల్లలు ఉపాధ్యాయులు అందరు కలిసి భోజ నాలు స్వతహాగా చేసుకుని తిని మధ్యాహ్నం స్కూల్ పిల్లలు, సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, భక్తి పాటలకు సినిమా పాటలకు, నృత్యం చేసి అలరించారు మరికొన్ని సాంస్కృతి కార్యక్రమాల్లో పిల్లలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఒక పండగ వాతావరణం ల ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కస్పాయింట్ ఎస్ బాలసుబ్రమణ్యం డైరెక్టర్స్ ఎం రమణ,,కెవి రమణ, ప్రమీల, లక్ష్మి, సాయి మల్లికా, వాజిత, రామకృష్ణ, రామానుజన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుప్రియ, అంజాద్ ఖాన్, షాహిన, నాగేశ్వరమ్మ, కె.వి ప్రసాద్, జనార్ధన్, వెంకటేశ్వర్లు, రాధా, సురేఖ, విజయలక్ష్మి చైతన్య, ప్రవీణ్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బలపరిచిన పేరాబత్తుల విజయానికి కూటమి నాయకులు ప్రచారం

### ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓటు ఆవశ్యతను వివరించిన కూటమి నాయకులు

### పేరాబత్తుల విజయం కోసం ప్రచారాన్ని హోరెత్తించిన గోకవరం కూటమి నాయకులు



గోకవరం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గోకవరం మండల కూటమి నాయకులు తమ ప్రచారాన్ని హోరోత్తించారు. కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీతో విజయం దక్కేటట్టు తమ యొక్క ప్రయత్నాలు ముమ్మరం చేశారు.స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రియ శిష్యుడు పేరాబత్తుల రాజశేఖరంను ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండి నాయకులందరూ నిత్యం ప్రచారం ముందుకు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రెవిన్యూ ఉద్యోగులను, మండల పరిషత్ ఉద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగులను ప్రైవేటు ఉద్యోగాలను , ఉపాధ్యాయులను, డాక్టర్స్ పాటు వివిధ రంగాలలో ఉన్నటువంటి గ్రాడ్యుయేట్స్ ను కలిసి పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. మొదటి ప్రాధాన్యత ఓటు ఏ విధంగా వేయాలో గ్రాడ్యుయేట్స్ కి వివరించడం జరిగింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బలపర్చిన అభ్యర్థి నెగ్గితే జగ్గంపేట నియోజకవర్గంనకు అధిక నిధులు మంజూరు రావడాని అవకాశాలు ఉంటాయన్నారు. రాజశేఖరం పేరు ముందు 1వ అంకెను మాత్రమే వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ.

### శ్రీ రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు అయిన సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి.

### జూలకల్లు హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బరామయ్య.



జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 22. శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 22. 2.2025 శనివారం సాయంత్రం మూడు గంటలకు జూలకల్లు హై స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి పంపిణీల కార్యక్రమం నిర్వహించినట్లు, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షు లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా, ప్రతి స్కూల్లో మరియు కాలేజీల్లోనూ విద్యార్థిని, విద్యార్థులకు స్వామి వివే కానంద సాహిత్యం పై పరీక్ష నిర్వహించి బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. అందులో భాగంగా శనివారం జూలకల్లు హైస్కూల్లో బహుమతి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు మెట్టుగోవింద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి దశనించే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకొని స్వామి వివేకానంద కలలు కన్నా, నవభారత నిర్మాణానానికి నాంది పలకాలని గోవిందరెడ్డి పిలుపునిచ్చారు . జూలకల్లు హై స్కూల్ హెడ్మాస్టర్ సుబ్బరామయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద భావాలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ యువత ఆచరిస్తున్నదని ఎప్పటికీ కూడా ఆశరిస్తుందని, ఆయన దేహాన్ని చాలించిన గాని ఇంకా 2000 సంవత్సరాలు ఆయన స్ఫూర్తితో యువత నడుస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జాగృతి పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం హెడ్మాస్టర్, మరియు హైస్కూలు అధ్యాపకులు అందరూ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, మరియు రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ మెట్టు గోవిందరెడ్డి ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలకి వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థి దశ నుండి నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంచేందుకు కృషి చేయడం, ముఖ్యంగా స్వామి వివేకానంద కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. అంతే కాకుండా ఆయన చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను ముఖ్యంగా పేద ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం విద్య ,వైద్య, ఆధ్యాత్మిక రంగాలలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ సత్కారం చేశామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రామారావు, శేషాద్రి, ఎంబి. ధర్మజా, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్ పి. బాలస్వామి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, దుర్గి .2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి. బాలస్వామి తెలిపారు.ఈనెల 24వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా పరీక్ష రుసుమును చెల్లించి దరఖాస్తులు వెబ్సైట్ నందు చెల్లించాలని పేర్కొన్నారు.అలాగే పరీక్షకు ఓసి, బీసి విద్యార్థులకు 150 /- లు, ఎస్సీ, ఎస్టీలకు 75 రూపాయలు చెల్లించాలని వెల్లడించారు.విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు.ఓసి,బీసీ విద్యార్థులు 01-09-2013 నుంచి 31-08-2015 మధ్య జన్మించిన వారు అర్హులని ఆయన వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రియల్ 20న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందనిఈ పరీక్షలో ఓసి, బీసీ విద్యార్థులకు 35 మార్కులు ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడారు.విద్యార్థులు ప్రవేశ పరీక్షలో చూయించిన ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ రూల్స్ కు లోబడి ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పరీక్ష పై మరింత సమాచారం కోసం9160649929 9440726818 నంబర్లకు ఫోన్ చేయవచ్చని ప్రిన్సిపాల్ పి. బాలస్వామి తెలిపారు.

# కెపిహెచ్ బి డివిజన్లోని కాలనీలోని ఇండస్ విల్లాస్ స్థానికుల ఫిర్యాదు మేరకు, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి 22.2.2025 కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ..అధికారులతో కలిసి డివిజన్లోని ఇందు విల్లాస్ వద్ద స్ట్రోమ్ వాటర్ కి సంబంధించి నూతన పైప్ లైన్ నిర్మాణంలోని పనులను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయమై ఎటువంటి ఇబ్బంది ఉన్న తమను సంప్రదించాలని అభివృద్ధికి ఎక్కడా కూడా రాజీ పడకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, అధికారులు డిఈ శంకర్ ,ఏఈ సాయి ప్రసాద్ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు...

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : మునుగోటి సత్యం అభ్యర్ధన



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, కారంపూడి.

కృష్ణా - గుంటూరు జిల్లాల ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు "1" వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోటి సత్యం గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఆయన గెలుపుకు కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అయన అన్నారు. కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం ఆయన మాట్లాడుతూ కృష్ణ - గుంటూరు జిల్లా లో ఉపాధ్యాయులు,పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయాలని ఆయన కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేసి అభివృద్ధి చేయలేక,ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశారన్నారు. ఐదేళ్లు అధికారం ఇస్తే ఏపీని లక్షల కోట్ల రూపాయిల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. స్కూళ్లల్లో, కాలేజీలలో, యూనివర్సిటీలకు గంజాయి ని అందించి రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చాడని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ అభివృధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు. నేడు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమంలో రాజీ పడలేదని తెలిపారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు, లక్షలాది మందికి సంక్షేమ పెన్షన్లు అందిస్తున్నారు అని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.




# పుల్లరి యోధుడు కన్నెగంటి హనుమంతు 103 వ వర్ధంతి

జనసముద్రం న్యూస్ గురజాల, ఫిబ్రవరి 22.పుల్లరి యోధుడు కన్నెగంటి హనుమంతు వర్ధంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నేషనల్ నవక్రాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు అన్నారు. కన్నెగంటి హనుమంతు 103వ వర్ధంతి ని పురస్కరించుకొని గురజాల పట్టణంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహించాలని,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పుల్లరి యోధుడు కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల చేర్చడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని కోరారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై వీరోచిత పోరాటం చేసిన కన్నెగంటి హనుమంతు భావితరాలకు ఆదర్శ పాయులని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, మాచర్ల.స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం గుర్తు తెలియని 50 సంవత్సరాలు వయస్సు గల ఒక మగ మనిషి అనాధ శవానికి స్థానిక మున్సిపాలిటీ వారి సహాయంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. గత ఐదు రోజుల క్రితం మాచర్ల పట్టణ తహసిల్దార్ కార్యాలయం దగ్గర గుర్తు తెలియని 50 సంవత్సరాలు వయస్సు గల మెగా మనిషి పడిపోయి ఉండటాన్ని గమనించిన స్థానికులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లేసరికి చనిపోయారు. ఈ విషయాన్ని వెంటనే మాచర్ల పట్టణ పోలీస్ సిబ్బందికి తెలియజేయగా వారి బంధువులు ఎవరైనా ఉన్నారేమో అని మీడియా ద్వారా గత ఐదు రోజుల నుండి ప్రకటనలు జారీ చేస్తున్నారు. ఐదు రోజుల నుండి బాడీ కూడా మాచర్ల పట్టణ గవర్నమెంట్ హాస్పటల్ మార్చురీ లోనే ఉంచారు. ఐదు రోజుల నుండి చనిపోయిన వ్యక్తి తాలూకు ఎవరూ రాకపోయేసరికి పోలీసు వారు ముఖ్యంగా పట్టణ ఎస్సై స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కి విషయాన్ని తెలియజేసి అంత్యక్రియలు జరపవలసిందిగా ఒక లెటర్ ను ఇచ్చారు. దానికి అంగీకరించిన వివేకానంద సభ్యులందరూ కూడా అనాధ శవాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు జరిపారు. ఈ విషయాన్ని పరిశీలించిన ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భవనాసి నాసరయ్య, టీచర్ గంద్రకోట శివసందర్ ప్రసాద్, శివ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




# పెన్షనర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, మాచర్ల.

పెన్షనర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవన్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో పెన్షన్ పై ఆధారపడి జీవించే వారిని అనేక ఇబ్బందులకు గురి చేశారని సకాలంలో పెన్షన్ అందక మానసిక ఇబ్బందులకు గురయ్యారని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను గత పాలకులు చిన్నాభిన్నం చేసినప్పటికీ పెన్షనర్ల కు సకాలంలో వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని అన్నారు. పెన్షన్ దారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకు మాదిరిగా వారి యొక్క బాగోగులు చూసుకుంటున్నాడని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు అనేక పరిశ్రమలు తీసుకురావడం జరుగుతుందని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పెన్షన్ దారులకు పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా నిలిచి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.



## పుస్తె మెట్టెల వితరణ

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 22 మెదక్ జిల్లా: చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి చెందిన బందేల దుర్గయ్య, పుష్ప కూతురి వివాహం శనివారం జరగగా చిన్నశంకరంపేటకు చెందిన వ్యాపారి బాబూలాల్ పుస్తె మెట్టలను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్ల శోభ శ్రీనివాస్, బందేల నర్సింలు, బందెల వెంకటేష్, ప్రభాకర్, కుమార్, సుధాకర్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి:

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 22: జైపూర్ గ్రామపంచాయతీ ని శనివారం రోజున మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సందర్శించారు, జైపూర్ గ్రామపంచాయతీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు, జైపూర్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను పరిశీలించి గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్ధాలు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సూచించారు, వారి వెంట జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, జైపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ ఉన్నారు

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు.





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని రాయగిరి ఎక్స్ రోడ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు చింతల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేడుకల్లో హాజరైన చింతల యువసేన ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాల తో స్వాగతం పలికారు,అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన అభిమానులకు కేక్ తినిపించిన చింతల ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం కోసం రావడం జరుగుతుంది అలాగే చింతల అభిమానులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా ప్రతి సంవత్సరం నా యొక్క జన్మదిన జరుపుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు గత 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో గత 25 సంవత్సరాల నుండి భువనగిరి ప్రజా జీవితంలో కొనసాగుతున్న పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో కొనసాగు తున్నను, నాను నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నంటే ఉండి నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,ఓం ప్రకాష్,మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్,ఎంపీపీ కేశవపట్నం రమేష్,డాక్టర్ ర్యకల శ్రీనివాస్,చెన్న మహేష్,గదే శ్రీనివాస్,అంకర్ల మురళీ, చిందం మల్లికార్జున్, బొమ్మారపు సురేష్,మాజీ ఎంపీటీసీ సమల్ వెంకటేశ్,జడల యశీల్ గౌడ్,కస్తూరి పాండు, బోయిని పాండు,బతక అశోక్,ఎడ్ల భారత్ రెడ్డి,పాలెపటి కొండల్, కంకణాలు మహేష్ ,మల్లెల నాగేందర్ బాబు,పోల ప్రవీణ్,ఆర్వింద్, సూర్వీ సంపత్ గౌడ్, చింతల యువ సేన నాయకులు, సామ రాజేందర్ రెడ్డి,కుతాడి సురేష్,వాళ్ళాపు విజయ్, దండ బోయి యన్ బాలరాజు, గాజుల నవీన్,పల్లపు రాజు, దోసపటీ హరీష్,వరస మదు, కవాడి నవీన్, అబ్దుల్ ఇర్ఫాన్,మోతే మనోహర్, నాగారం నరేష్,దాసరి పాండు, సుధగని రాజు ,పాల్గొన్నారు.



## ముదిగుంట గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 22: జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామపంచాయతీ ని మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సందర్శించారు, ముదిగుంట గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్ధాలు లేకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి చూసు కోవాలని, 2024-2025 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులను 25-02-25 తేదీలోపు 100% పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని వాటర్ శానిటేషన్ కు సంబంధించిన ఏడు రిజిస్టర్లను పరిశీలించి, గ్రామం నుండి సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్ట్ పెరుగు తయారు చేయాలని, నర్సరీని పరిశీలించి మొక్కలు 100% పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, వారి వెంట జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు

# నిజమైన పేదవారికి మాత్రమే ఇంటి స్థలం పట్టా అందాలి

**జీవో 30లో తెలిపిన నిబంధనల మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో నిర్మాణాల క్రమబద్ధీకరణ**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, ఫిబ్రవరి 22(జనసముద్రం న్యూస్):

నిజమైన పేదవారికి మాత్రమే ఇంటి స్థలం పట్టా అందాలని, జీవో 30లో తెలిపిన నిబంధనల మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో నిర్మాణాల క్రమబద్ధీకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు వీఆర్వోలకు ఇళ్ల పట్టాల రీ వెరిఫికేషన్, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇంటి స్థలం పట్టా లేనివారికి ఇంటి స్థలం పట్టా మంజూరు చేసిందని, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇంటి స్థలం పట్టా అందాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సీసీఎల్ఏ వారు ఇచ్చిన ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ద్వారా అనర్హులను గుర్తించి వారికి ఇచ్చిన ఇంటి పట్టాను రద్దు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం చేపట్టేందుకు తాసిల్దార్ ఆధ్వర్యంలో వీఆర్వో విలేజ్ సర్వేయర్ బృందంగా ఏర్పడి తమ మండలాల పరిధిలోని హౌసింగ్ లేఔట్లను సందర్శించి లబ్ధిదారులు బిపిఎల్ కు చెందినవారా లేదా అనేది గుర్తించాలని ఆదేశించారు. ఇన్కమ్ టాక్స్ కట్టడం, కారు కలిగి ఉండడం, ఇతర ప్రైవేట్ భూమి వారి పేరు మీద ఉండడం, చనిపోయి ఉండడం, చట్టపరంగా వారసులు లేకపోవడం, పెళ్లి కాకుండా ఉండే లబ్ధిదారులు, ప్రభుత్వ ఉద్యోగులు వంటి 17 రకాల నిబంధనల మేరకు లబ్ధిదారులు బిపిఎల్ కు చెందిన వారా లేదా అనేది గుర్తించాలని ఆదేశించారు. కొంతమంది లబ్ధిదారులు అనర్హులైనప్పటికీ ఇంటి స్థలం పట్టా పొందారని, వారిని లబ్ధిదారుల నుండి తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీఆర్వోలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా బిపిఎల్ కు చెందని వారిని తొలగించాలని ఆదేశించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జీవో 30 ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ అనే అంశం పై రాయచోటి ఇన్చార్జి తాసిల్దార్ నరసింహ కుమార్ అన్ని మండలాల తాసిల్దార్లకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 15 అక్టోబర్ 2019 నాటికి అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో కుటుంబం నివసించేందుకు అనువైన నిర్మాణాన్ని చేపట్టి ఉంటే నిర్మాణానికి సంబంధించిన ఆధారాలను నిర్మాణం చేపట్టిన వారి దగ్గర నుంచి తీసుకొని కూలంకషంగా పరిశీలించిన అనంతరం క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. 15 అక్టోబర్ 2019 తర్వాత ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ చేయరాదని సూచించారు. క్రమబద్ధీకరణ చేసేటప్పుడు బిపిఎల్ కు చెందినవారా లేదా అనేది గుర్తించి అనంతరం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పేదరిక నిర్మూలన- పి4 సర్వే, తదితర అంశాలపై ఎమ్మార్వోలకు ఎంపీడీవోలకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఏడి సర్వే భరత్, అన్ని మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ను విమర్శించే స్థాయి నీకు లేదు జగదీష్ రెడ్డి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 22,

రాష్ట్రంలో ప్రజల మద్దతు కోల్పోయి ఘోరంగా ఓటమిపాలైన బిఆర్ యస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని, చంద్రబాబు నాయుడు గారిని ఈ రాష్ట్రంలో అడుగుపెట్టనివ్వం తరిమి కొడతాం అంటూ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు హెచ్చరించారు. ఈరోజు మధిర పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్థాయికి మించి చంద్రబాబు పై విమర్శలు చేస్తున్నాడని మరొకసారి చంద్రబాబు బూచి చూపించి ప్రాంతీయవాదం లేవనెత్తి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో 1,80,000 క్రియాశీలక సభ్యత్వాన్ని కలిగి ఉన్న జాతీయ పార్టీ అని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన చంద్రబాబుపై బిఆర్ యస్ నాయకులు ఎన్ని కుహనా విమర్శలు చేసినా, తెలంగాణ లో తిరిగి అధికారంలోకి రావడం అసంభవమని, తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. అధికారానికి దూరమై దిక్కుతోచక ఏం చేయాలో పాలుపోక చంద్రబాబు ను విమర్శిస్తున్న వాళ్లను చూస్తుంటే జాలి కలుగుతుందని చెప్పారు. బలమైన సంస్థాగత నిర్మాణం కలిగిన తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని, పక్క రాష్ట్రంలో సైకో పాలనలో పూర్తిగా దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి, కూటమి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని హనుమంతరావు తెలిపారు. భవిష్యత్తులో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతు తెలుగుదేశం పార్టీకి వుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. సమావేశంలో ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర పట్టణ టిడిపి మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మధిర మండల రూరల్ టిడిపి మాజీ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, టిడిపి నాయకులు పాశం రామనాథం, పోతినేని కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయండి,

**నిరుద్యోగులకు ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మేలు:**

**పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ: తెలంగాణలో ప్రజా ప్రభుత్వం:**

**చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:**

**నిరుద్యోగులకు ఉద్యోగులకు అండగా ఉంటా: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి : వి నరేందర్ రెడ్డి:**



జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 22: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, చెన్నూరు పట్టణంలోని ఎం ఆర్ ఆర్ గార్డెన్ లో శుక్రవారం రోజున చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది, ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల నాయకులు, రాష్ట్ర నాయకత్వ అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వని ఖరారు చేసిందన్నారు, నరేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలి అన్నారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు, 13 ఏళ్ల తర్వాత గ్రూప్ -1 పరీక్ష నిర్వహించామని,317 జీవో బాధితులకు ఉపశమనం కల్పించామన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని 56,000 ఉద్యోగాలను భర్తీ చేసినట్టు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని నిరుద్యోగుల సమస్యలను ఉద్యోగుల సమస్యలను స్థానిక ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి పరిష్కరించడానికి కృషి చేస్తా అన్నారు, ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించగలరని పట్టభద్రులను కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, పల్లె రాజు, నోముల ఉపేందర్ గౌడ్, మోహన్ రెడ్డి, చెన్న సూర్యనారాయణ, పాల్గొన్నారు

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రంగు హంగులతో ముస్తాబైన మహేశ్వరం శివగంగ

## 25 నుండి రాజరాజేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



జనసముద్రంన్యూస్ మహేశ్వరం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో చారిత్రకంగా ప్రసిద్ధిగాంచిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ శివగంగ రాజ రాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రంగు హంగులతో ముస్తాబైంది. ఐదు రోజుల పాటు వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలు . జాతర ఈ నెల 25 మంగళవారం గణపతిపూజ, పుణ్యాహవచనములు, ద్వజారోహణ పూజలతో ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ అల్లె కుమార్ కార్యనిర్వాహణాధికారి ఎల్. మురళీకృష్ణలు తెలిపారు. ఫిబ్రవరి 26 బుధవారం మహాశివరాత్రి పర్వదినం రాజరాజేశ్వరస్వామి ఏకాదశ రుద్రాభిషేకం. అమ్మవారికి కుంకుమార్చన, సహస్రనామార్చాన, బిల్వార్చన, మంత్ర పుష్పము, మంగళహారతి, తీర్ధప్రసాధములు, రాత్రికి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు. డైరెక్టర్లు తెలిపారు.27 న గురువారం రాజరాజేశ్వరస్వామి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి 8 గంటలకు రాజరాజేశ్వరస్వామి, రాజరాజేశ్వరదేవి కళ్యాణోత్సవం జరుగుతుంది. పిబ్రవరి 28 న శుక్రవారం రాజరాజేశ్వరస్వామి రుద్రహెూమం, రథోత్సవం ( తేరు) గ్రామంలో రథం ఊరేగింపు తదుపరి ముఖ్య అతిథులుకు, ధాతలకు. సన్మాన సత్కార కార్యక్రమాలు జరుగును. మార్చి 1 న శనివారం రాత్రి లలితాంబిక సేవాసమితి సామూహిక లలిత సహస్రనామ పారాయణం. దోపోత్సవం, అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు జరుగును.మహేశ్వరం క్షేత్రంలి దేవతల వలన ప్రాముఖ్యం పొందిన ప్రదేశం పుణ్యక్షేత్రం. నీటి వలన ప్రాముఖ్యత పొందిన ప్రదేశం పుణ్య తీర్థం..సామాన్యంగా క్షేత్ర, తీర్థములు రెండింటిచే ప్రాధాన్యతపొందినవి చాలా అరుదుగా వుంటాయి. అలాప్రసిద్ధి గాంచిన ప్రదేశాలలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరంశివగంగ రాజరాజేశ్వరాలయం ఒకటి. హైద్రాబాద్ నుండి శ్రీశైలంవెళ్ళే దారిలో హైద్రాబాద్ నగరానికి కేవలం 28.కి.మీదూరంలో వుంది. ఈ క్షేత్రానికి సంబంధించి రెండు గాధలుప్రచారంలో వున్నాయి. ఇక్కడి శివగంగ పుష్కరిణీలోని నీటితో అభిషేకించి మారేడు దళాలతో పూజి పూజిస్తేసంతోశించి అష్ట ఐశ్వర్యాలను ముక్తిని ప్రసాదించే కరుణా మయుడైన పరమ శివుడు శ్రీరాజ రాజేశ్వరుడు.రాజ రాజేశ్వర స్వామి నామాన్ని తలిస్తే ఏడు జన్మల పాపం పోతుంది. పూర్వ కాలంలో ఋషులు, మానవులు.దేవతలు తమ కష్టాల నుంచి రక్షించమని శివుడినిప్రార్థిస్తూ తపస్సు చేయగా రాజారాజేశ్వరుడు ప్రత్యక్షమై వారి కోర్కెలను తీర్చడమేగాక వారి కోరిక మేరకు ఇక్కడే వెలిసిన భక్తవ శంకరుడు శ్రీ రాజరాజేశ్వరుడు. రాజ రాజేశ్వరుడిగా పేరొందినశివుడు ఇక్కడి ప్రధాన దైవం త్రేతా, ద్వాపరయుగాల్లో పూజ లందుకున్న శివుడు కలియుగంలో పాపాలను చూడలేక ఇక్కడి శివగంగలో వున్నాడని ప్రతీతి.కాక తీయుల కాలంలో కాకతీయ ప్రభువులు ఇక్కడిశివుడికి ఆలయం నిర్మించి రాజరాజేశ్వరస్వామిగానామకరణం చేశారని పురాణగాథ. ఈ శివలింగాన్నిసందర్శిస్తే ఇహపర భావనలు, వాంఛలు తొలిగి అలౌకిక ఆనందం కలుగు తుందని భక్తుల నమ్మకం. రాజ రాజేశ్వరస్వామి క్రింది భాగంలో రాజ రాజేశ్వర దేవి భక్తుల పూజలందుకుంటున్నారు.మహా శివరాత్రి రోజున రాజ రాజేశ్వరున్నిదర్శించుకుంటే సకల భోగ భాగ్యాలు లభిస్తాయని,ఒక్క మారేడు ఆకుమ అర్పిస్తే మూడు జన్మల పాపంహరిస్తాడాని భక్తులు విశ్వసిస్తారు. రాజరాజేశ్వరఆలయం చుట్టూ షోడశ మూర్తులు అంటే 16 శివరూపాలు ప్రతిష్టించారు.దోష నివారణీ శివగంగలిమహేశ్వరం శ్రీ రాజేశ్వర స్వామి శివ గంగ పుష్కరిణికి ఒక ప్రత్యేకత వుంది. ఈ ధర్మగుండంస్వర్గ, మర్త్య, పాతాల లోకాల్లో ప్రశక్తిగాంచి గంగానది పుణ్య నదుల వలె పవిత్రమైనదని పురాణాలు చెబుతున్నాయి. శివగంగగా పిలువబడే ఈ గుండంలోస్నానమాచరిస్తే సమస్త భూత ప్రేతాది గ్రహచార బాధలు, సమస్త వ్యాధులు తొలిగి పోతాయని భక్తుల ప్రగాఢవిశ్వాసం. దేవేంద్రుడు వృతాసుర వధానంతరం చుట్టుకున్నబ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టుకునేందుకు తన గురువుబృహస్పతి సలహాపై ఈ క్షేత్రానికి వచ్చి శివగంగలోస్నానమాడి పవిత్రుడైనట్లు పురాణగాధలు తెలుపుతున్నాయి.చారిత్రక గాధలిమహేశ్వరం లోనిశ్రీ శివగంగ రాజ రాజేశ్వరాలయంతోపాటు పరిసర ప్రాంతాల్లో అనేక దేవాలయలను 13వ శతాబ్దంలో కాకతీయ ప్రభువులు నిర్మించగాగోల్కొండ చివరినవాబు అబ్దుల్ హసన్ తానీషా కాలం నాటికి శిథిలావస్థకు చేరుకున్నాయి.తానాషా కొలువులో మంత్రులు, సేనాధిపతిగా పని చేసిన అక్కన్న,మాదన్నలు 1672 నుండి 1680మధ్య కాలంలో పునరుద్ధరించినట్లు చరిత్ర తెలుపుతుంది.1687 లో ఢిల్లీ పాదుషా ఔరంగజేబు గోల్కొండనుముట్టడించడంతో ఇక్కడి కట్టడాలు ధ్వంసం చేయబడ్డాయి. తిరిగి భక్తులు దేవస్థాన కమిటి వారు, దాతలసహకారంతో 1981లో ప్రభుత్వ అనుమతితో లింగ ప్రతిష్టచేసి ఆనాటి నుండి రాజరాజేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలుగా ఘనంగా నిర్వన్నారు. ప్రతి యేటా బ్రహ్మత్సవాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య విశేషంగా పెరుగుతుంది.

# సిపిఎం జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

## -బటుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి. 22)జనసముద్రం న్యూస్
వలిగొండ మండల కేంద్రంలో ఈనెల 25న సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలు ఇవ్వడం జరిగింది. సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన హామీలను అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరపడం లేదు. రైతాంగానికి రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్,అనేక రకాల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయింపు విషయంలో గుండుసున్నాను మిగిల్చింది బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 25న జరిగే విస్తృత స్థాయిసమావేశంలోభవిష్యత్కార్యాచరణ తీసుకుంటామని వారు అన్నారు.

# చింతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా.ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 22)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువ సత్కరించి,కేక్ కట్ చేసి మెమంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డి ఈ ఈ ఎలాంటి కరెంటు కొరత లేవని స్పష్టం చేశారు.

## నిరంతరంగా విద్యుత్ సరఫరా



జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
భువనగిరి పట్టణంలో విద్యుత్ కార్యాలయం నుండి భువనగిరి డి ఈ ఈ పత్రిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎలాంటి విద్యుత్ కోతలు లేవని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి కథనం పై స్పందించారు వేసవి రాకముందే కరెంటు కోతలు అని ఈ కథనంలో ఉన్న అంశాలు అవాస్తవమని ఖండించారు ఎక్కడైనా సమస్యలు వస్తే ముందుగానే సమాచారం ఇచ్చి కరెంటును తీయడం జరుగుతుందని తెలిపారు వేసవికాలం దృష్ట ముందస్తు చర్యలో భాగంగా ఓవర్ లోడ్ సమస్యలు ఉన్న 101 ట్రాన్స్ఫారం గుర్తించి ఆ ప్రాంతాల్లో అదనంగా 95 ట్రాన్స్ఫారంలో ఏర్పాటు చేయడం జరిగింది . జిల్లాలో ఉన్న 33/11 kv సబ్ స్టేషన్ల పరిధిలో అదనంగా రీ పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు మరియు వ్యవసాయ బావుల దగ్గర నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు విద్యుత్ సరఫరా సమస్యలు ఏమైనా ఉంటే ఎస్ వెంకటేశ్వర్లు కంట్రోల్ రూమ్ కి ఫోన్ నెంబర్ 9491065938 సంప్రదించగలరని డి ఈ తెలిపారు.

# విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు





ఫిబ్రవరి 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)నందు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత (రుతుక్రమం) పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా వెల్ఫేర్ అధికారి (డి డబ్ల్యు ఓ) కృష్ణవేణి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికల నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతఎలాతీసుకోవాలోతగుజాగ్రత్తలుతెలియచేశారు. "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జీవో శానిటరీ నాప్కిన్స్ ప్యాడ్స్ విద్యార్థునీలకు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రమాకాంత్ శర్మ, మండల అభివృద్ధి అధికారి సుజాత, సిడిపిఓ సక్కుబాయి, మండల వైద్యాధికారి శ్రీదేవి, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి , ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుబాయి, కేజీబీవీ ఎస్ఓ వాసవి, సూపర్వైజర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు హరినాథ

## మనవడుహిమన్ను బర్త్డే వేడుకలు..




ఫిబ్రవరి 22 జనసముద్రంన్యూస్
ఆలేరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్ గారి మనుమడు హిమాన్ను మొదటి సంవత్సర పుట్టినరోజు సందర్భంగా ప్రకాష్ గార్డెన్ లో పుట్టినరోజు వేడుకలకు హాజరై హిమాన్నును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి శ్రీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి వెంట ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ మొగులగాని మల్లేశం గౌడ్ యాదగిరిగుట్ట కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు మాజీ సర్పంచ్ చెక్కిళ్ళ రవి బి ఆర్ ఎస్ నాయకులు చెక్కిళ్ల శ్రీను పత్తి వెంకటేష్ మాజీ కౌన్సిలర్ బేతి రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి సరాబ్ సంతోష్ జింకల భరత్ యాదవ్ మైనార్టీ జిల్లా నాయకులు ఫయాజ్ ఖాన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అధికారం ఉన్న లేకున్నా బడుగు బలహీన వర్గాలకు సేవ చేసే పార్టీ టిడిపి

**-మా నాయకుని జోలికి,కార్యకర్తల జోలికి ఇంకొక్కసారి వస్తే తొక్కుకుంటూ పోతాం ఖబర్దార్**
**-టిటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి మన్నె సంజీవరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి. 22)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల కేంద్రంలో టీటీడీపీ రాష్ట్ర పార్టీ మాజీ కార్యదర్శి మన్నె సంజీవరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్నాయకులు కెసిఆర్,హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత మాటలను తీవ్రంగా ఖండించి నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా మన్నె సంజీవరావు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ గా కెసిఆర్ దేశ్ కి నేతగా ఆంధ్రప్రదేశ్ లో మహారాష్ట్రలో పార్టీ కార్యాలయలు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులను పెట్టి 600కారులో ర్యాలీలు తెలంగాణ సొమ్మును పక్క రాష్ట్రలకు ఖర్చు పెట్టిన నీవు తెలంగాణ ద్రోహి. 1982 సంవత్సరం నుండి ఇప్పటి వరకు అధికారం ఉన్నా,అధికారం లేకున్నా బడుగు బలహీన వర్గాలకు సేవ చేసే పార్టీ టీడీపీ. ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి అధిక ఆదాయానికి కారణం చంద్రబాబు గొప్పతనం. తెలంగాణలో పుట్టిన పార్టీ తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయడు. ప్రపంచం మెచ్చిన నాయకుడు విజినరీ లీడర్ మా నాయకుడు. ఇంకోక్కసారి మా నాయకుని గాని మా టీడీపీ కార్యకర్తల జోలికి వచ్చిన తొక్కుకుంటూ పోతాం ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల టీటీడీపీ పార్టీ అధ్యక్షులు జొనవాడ భాస్కర్ రెడ్డి,జంగారెడ్డి,రామస్వామి,బస్వాయ్య,భాస్కర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ లో యువతియువత పెద్ద ఎత్తున జాబిమేలకు హాజరయ్యారు

## కృషి ఐటిఐ జాబ్ వేళాకు అనూహ్య స్పందన







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
కృషి ఐటిఐ లో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని కృషి ఐటిఐ మరియు పారామెడికల్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ జాబ్ మేళాకు అర్హత ఉన్న 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని అన్నారు. ఎక్కువ అభ్యర్థులు మహిళలే కావడం గమనార్హం. ఈ జాబ్ మేళాలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 200 మంది తోపాటు మిగతా అందరికీ కూడా తదనంతరం జరిగే జాబ్ మేళాలలో వారికి కచ్చితంగా ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫార్మా రంగం లో ఎవరైనా ఉద్యోగం రాని వారు ఉంటే వారు నన్ను సంప్రదిస్తే నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉద్యోగాలు ఇచ్చుటకు ప్రయత్నం చేస్తానని అన్నారు. నిర్మాణ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సంపత్ మాట్లాడుతూ 1000 మందికి పైగా జాబ్ మేళాకు హాజరయ్యారని అన్నారు. ఎటువంటి ఉద్యోగాలు అయినా సరే జాబు కోసం వెతికేవారు కృషి ఐటిఐ ప్రవీణ్ సార్ ని సంప్రదించాలని కోరారు. ఈ జాబ్ మేళాకు హాజరైన కంపెనీలు వరుసగా కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్, యాక్సిస్ బ్యాంక్,ముత్తూట్ ఫైనాన్స్, స్ట్రైకర్ ఎలక్ట్రికల్స్,పవన్ మోటార్స్,హెచ్ ఆర్ కొ కంపెనీ,బెల్ స్టార్,క్రాఫ్ట్ టెక్ కో ఐటి సొల్యూషన్స్,ఏవీఎస్ డాటా సర్వీసెస్ కంపెనీలకు సంబంధించిన హ్యూమన్ రిసోర్స్ పర్సన్స్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్, సీఈవో, కృషి ఐటిఐ ప్రెస్మెంట్ ఆఫీసర్లు రమేష్, శ్యామ్, యాకుబు, శ్రావణ్ రెడ్డి లు పాల్గొని ఈ మెగా జాబ్ మేళా ను విజయవంతం చేశారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 22.2.25
కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం నందు, ఏర్పాటుచేసిన కుకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు జన్మదిన వేడుకల్లో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని,వారిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం కాంతారావు పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కార్యాలయ ప్రాంగణం నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని దానం చేసిన దాతలకు రాజేశ్వరరావు సర్టిఫికెట్లు అందించి వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యారావు,జిల్ల కో కన్వీనర్ యా%శీ%జాల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణానికి విరాళం

## అందజేసిన తొర్పునూరి స్వప్న రాజశేఖర్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 22) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు శివాలయం పునర్నిర్మాణం కొరకై దాత గుడూరు గ్రామ వాస్తవ్యులు మాజీ ఎంపిటిసి తొర్పునూరి స్వప్న - రాజశేఖర్ గౌడ్ రూ. 25,116/- రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవి కుమార్,మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్,అల్వాల కాటమయ్య గౌడ్,పంజాల రామారావు గౌడ్,ఎలిమినేటి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా లో గోల్డ్ మెడల్స్ తో సత్తా


## చాటిన ఉషు సిస్టర్స్ అకాడమీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22
మహబూబాబాద్ జిల్లా లోఅలహాబాద్ జిల్లా ఇందిరా ప్రియదర్శి క్రీడా మైదానంలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ ఉషు చాంపియన్ షిప్ -2025 క్రీడా పోటీలలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఉషు సిస్టర్స్ అకాడమీ మాస్టర్స్ అయేషా తస్నీమ్,సోహ తబస్సుం సత్తా చాటి విజయం కైవసం చేసుకొని బంగారు పతకాలు సాధించగా అదే అకాడమీ లో శిక్షణ పొందుతున్న శ్రీరాం ఉదయశ్రీ వెండి పతకం సాధించి మానుకోట ఉషు సిస్టర్స్ అకాడమీ తరపున విజయకేతనం ఎగురవేసింది.
బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని మెరుగు పర్చేలా ,భవిష్యత్ లో ఎన్నో విజయాలను పొందేలా స్వీయ రక్షణ క్రీడల్లో నిష్ణాతులను చేస్తూ కుటుంబంలో కూడా తల్లితండ్రుల ఆశలను సజీవం చేసేలా పిల్లలకు ఉషు లో శిక్షణ ఇస్తూ మహోన్నత వ్యక్తితంతో దూసుకుపోతున్న ఉషు సిస్టర్స్ అకాడమీ మాస్టర్స్ అయోష తస్నీమ్ ,సోహ తబస్సుం లను మహబూబాబాద్ జిల్లాకు చెందిన పలువురు క్రీడాభిమానులు,ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు తమ అభినందనలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్

## కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 22)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ రెండవ వార్డుకి కె వి స్కూల్ ఎదురుగా గతంలో 10 లక్షల నిధులతో ప్రారంభోత్సవం అయిన సిసి రోడ్డుని శుక్రవారం రోజున మరియు శనివారం రోజున రోడ్డు వెయ్యడాన్ని పరిశించిన మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్.
ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని నాణ్యతను పాటించి,రోడ్డు వేయాలని సూచించారు.

# ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



జనసముద్రం న్యూస్
కూకట్పల్లి ప్రతినిధి 22.2.2025
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మీబాయి దంపతులు నిరంతరం ప్రజా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే గా అభివృద్ధి పనులే కాదు నా అన్న వారికి ఎవరు లేకున్నా నేనున్నా అంటూ భరోసా ఇస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మీబాయి దంపతులకు వివాహ వార్షికోత్సవ శు భాకాంక్షలు తెల్పిన బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం" అధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 22

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ పరిధిలో "సంపూర్ణ సురక్ష కేంద్రం"ఆధ్వర్యంలోమెగాహెల్త్క్యాంపునిర్వహించారు .ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ మెగా హెల్త్ క్యాంపు దాదాపు 284 మందిని ఓపి ద్వారా పాల్గొన్నారని , ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు., అదేవిధంగా శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని రెండు వారాల






నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవిఎయిడ్స్ పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,,సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ ఎన్టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య,, దిశ సారయ్య,

# ఆశ్రమ పాటశాలలను, మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఆశ్రమ బాలుర, బాలికల పాటశాలను, మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా మెనూ ప్రకారంగా భోజనం రుచికరంగా అందించాలని, విద్య బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్ రూం, వంటగదులను అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. వేడి వేడి





పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాట్యంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలు వేసి వారి యొక్క తెలివితేటలను పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలాల జాతరకు పటిష్ట బందోబస్తు: మంచిర్యాల డిసిపి భాస్కర్ (ఐపీఎస్)







జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 22: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించే వేలాల జాతర ఏర్పాట్లను , శనివారం రోజున వేలాల గుట్టపైన వేలాల గ్రామంలోని దేవాలయం వద్ద ఏర్పాట్లను మంచిర్యాల డిసిపి భాస్కర్ (ఐపీఎస్) స్థానిక పోలీస్ అధికారులతో కలసి పరిశీలించారు, మంచిర్యాల డిసిపి భాస్కర్ (ఐపీఎస్) మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎలాంటి ప్రమాదాలకుఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని జాతర సమయంలో ట్రాఫిక్ సమస్య రాకుండా జాతరకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవుడి దర్శనం చేసుకుని తిరిగి వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, గోదావరి నది వద్ద ఏర్పాటుచేసిన పుణ్య స్థానాల ప్రదేశాలను పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి స్థానిక పోలీసు అధికారులకు సూచనలు సలహాలు చేశారు, వారి వెంట, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్ భీమారం ఎస్సై శ్వేత ఉన్నారు

# అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు – షీ టీంలున్నాయి జాగ్రత్త

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల, ముత్యాలమ్మ గూడెం లో ఈ అవగాహన కార్యక్రమం నందు షీ టీం ఆర్ ఎస్ ఐ సునంద సంయుక్తంగా అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా,మానవ అక్రమ రవాణా, మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరిస్తూ:- విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలనిదీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను గాని లేదా షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని వివరించినారు.

ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి.సేఫ్ యాప్ ( ట్రావెల్ సేఫ్ )నుప్రతిఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని , సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో




మాట్లాడరాదని,

ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకుకానీసంప్రదించాలనితెలియపర్చనైన ది. షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.

ఇంకా మానవ అక్రమ వివాహ రవాణ, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 500 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని, తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువుపోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.

ఈ ప్రోగ్రాం లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల స్కూల్ ఇన్చార్జి మొగులయ్య మరియు అధ్యాపక సిబ్బంది,

షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి ,భరోసా నుండి జయశ్రీ,బేబీ,

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రిషి స్కూల్లో సైన్స్ ఫెయిర్ మహోత్సవం

## -పాల్గొన్న స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు,విద్యార్థులు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 22) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రిషి స్కూల్ లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిషి స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొని సైన్స్ ఫెయిర్ శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు 120 స్టాల్స్ ను ఏర్పాటుచేసి వివిధ రకాలైన వారు భవిష్యత్తులో వారు ఇంజనీర్లుగా,డాక్టర్లుగా,సైంటిస్టులుగా ఉండాలని ఉద్దేశముతో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ అంతరిక్షంలోనికి వెళ్లే రాకెట్ ప్రయోగాలు టోల్గేట్ వివిధ రకాల రాజకీయ నాయకులు చిత్రాలు ఇలా ఎన్నో విధాలుగా వారి కళను కలలను రుజుపరుస్తూ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో వారికి సహకరించిన వారి తల్లిదండ్రులకు మరియు మేనేజ్మెంట్ వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రిషి స్కూల్ మేనేజ్మెంట్ అధ్యాపక బృందం,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్కూల్లో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించినందుకు అధ్యాపకులు,విద్యార్థినీ,విద్యార్థులను అభినందించినారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి. 22) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు,ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శనివారం రోజు విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని,మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితంలో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య



ఎక్కువగా పెంచే విధంగా చూడాలని,విద్యార్థులకు డిజిటల్ క్లాసులో మరియు ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని హెడ్మాస్టర్ కు సూచనలు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి,చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సబ్ జైల్ గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర మరియు వ్యక్తిత్వ వికాసం కలిగించే పుస్తకాలను అందజేయడం జరిగింది




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ జైల్ గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర, మరియు వ్యక్తిత్వ వికాసం కలిగించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జైలర్ మల్లెల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ చక్కటి కార్యక్రమాన్ని తీసుకున్నందుకు అభినందనలు తెలియజేస్తూ ముందు ముందు మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పుస్తక పఠనం వలన ప్రతి మనిషిలో మార్పు వస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పుస్తకాలకు ఆర్థిక సహకారం అందించిన గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, ప్రముఖ సామాజిక, బిసి రాష్ట్ర నాయకులు శంతన్ రామరాజు, మొగిలి శ్రీనివాస్ రెడ్డి,వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు, న్యాయవాది మామిడాల సత్యనారాయణ, మోక్షగుండం విశ్వేశరయ్య గ్రాధాలయం చైర్మన్స షేక్ జానీ, సబ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి, సోమరాపు వీరస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బొడ్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అర్హునికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

## –మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 22) జనసముద్రం న్యూస్ మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ సహకారంతో

మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కేశవరం గ్రామానికి 101 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని గూడు లేని ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అధికారులు సూచనలు సలహాలు పాటించి ఇండ్లు నిర్మించుకోవాలని ఇండ్లు పెద్దగా నిర్మించి అప్పుల పాలు కావద్దని అతి తొందరగా ఇళ్లనిర్మాణంప్రారంభించాలని అన్నారు.




ఈకార్యక్రమంలో ఇన్చార్జి డిపిఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ మూర్తి,డిఈఈ భగవంత రావు,ఎంపీడీవో గీతారెడ్డి,ఎంపీఓ మంగతాయారు,పంచాయతీ సెక్రెటరీ గౌతమి,మాజీ ఎంపిటిసి హనుమంత రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్,మల్లేష్ యాదవ్, రామస్వామి,గ్రామపంచాయతీ సిబ్బంది,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# స్థానిక సమస్యలపై టెన్నిస్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన అశోక్ చౌహాన్





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 22.2.2025 కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ శనివారం నాడు కెపిహెచ్బి కాలనీలో పర్యటించారు. మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ, వెలగని వీధిదీపాలు టౌన్షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి జోనల్ కార్యాలయంలో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా వారు కోరారు

అంతకుముందే వీరు సమస్యలను బండి రమేష్ వద్ద పేర్కొనడంతో ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటించారు. పారిశుధ్య పనులను వెంటనే ప్రారంభించారు దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు ఇన్చార్జి బండి రమేష్ కి జోనల్ కమిషనర్ చౌహాన్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలు

## ఘనంగా 56వ ఉరుసు పాల్గొన్న వివిధ ప్రజా పతినిధులు





ఫిబ్రవరి 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నల్లగొండ జిల్లాలో రెండవ జాన్ పహాడ్ గా చింతపల్లి మండలం పి కే మల్లెపల్లి గ్రామంలో విరాజుల్లుతున్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ అని దర్గాకు విచ్చేసిన భక్తులు పేర్కొంటున్నారు ఈనెల 21వ తారీకు నుండి పీకే మల్లెపల్లి గ్రామంలో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు అత్యంత వైభవం గా హైదరాబాదు నుండి తీసుకువచ్చిన సందల్ (గంధం)ను శుక్రవారం రాత్రి ఊరేగించి శనివారం తెల్లవారుజామున దర్గాకు చేర్చడం జరిగింది ఈ కార్యక్రమం గత 56 సంవత్సరాల నుండి జరగడం విశేషం ఈ దర్గాకు నల్గొండ జిల్లా నుండి మరియు ఇతర జిల్లాల నుండి కూడా వేల మంది హాజరై దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమనికి విచ్చేసిన భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాలు మరో రెండు రోజులపాటు కొనసాగుతాయని దర్గా కమిటీ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మరియు నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతవత్ బిల్య నాయక్ వివిధ పార్టీల నాయకులు నేతలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడల యషీల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.22)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువ సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్ళు,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు.



# అక్షయ విద్య ఫౌండేషన్ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న తెలంగాణ గవర్నర్ కృష్ణదేవన్ వర్మ





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి 22.2.25 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో అక్షయ విద్య ఫౌండేషన్ వారి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణా గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ విచ్చేయనున్నా సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అక్షయ విద్య ఫౌండేషన్ భవనం ప్రారంభోత్సవానికి విచేస్తున్న గవర్నర్ కి, మంత్రులకు, ప్రముకులందరికి మా తరపునుండి మరియు మా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ తరపునుండి కూడాసాదరంగాఆహ్వానంపలుతున్నామనితెలియచేసారు. సభ ప్రాంగణంలో ఏర్పాట్లన్నీ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫౌండేషన్ ఫౌండర్ వరప్రసాద్, యు బి డి సూపర్వైజర్ నాగరాణి, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సార్లూ మూడోలైనుకు ఫ్లాట్ఫారం లేకుంటె రైలెట్లెక్కాలే..?

**- నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుంటే తీవ్ర ఇబ్బందులు తప్పవు.**

**- పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళల సంగతేమిటి..?**

**- శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

మహబూబాబాద్. రైల్వే స్టేషన్లో ... నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుండానే మూడో లైన్ ఎట్లేస్తరని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అధికారులను ప్రశ్నించారు. మూడో లైన్ నిర్మాణంతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో వరంగల్ తరహాలో నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించాల్సి ఉంది. కానీ ఇందుకు భిన్నంగా పనులు జరుగుతున్నాయని తెలుసుకున్న శంతన్ రామరాజు రైల్వే అధికారులను ప్రశ్నించారు.అయితే పై అధికారుల ఆదేశానుసారమే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ అమృత్ భారత్స్టేషన్గా ఎంపికై 39కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్న క్రమంలోమూడో లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే కొత్తగా వేస్తున్న లైనుకు రెండువైపులా ఫ్లాట్ ఫారాలను నిర్మించాల్సి ఉండగా శ్రీనివాస్ టాకీస్ వైపు నిర్మించకపోవడం సరైందికాదన్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కి



మూడో ఫ్లాట్ ఫారం చేరుకొని రైలెక్కడం కష్టంతో కూడుకున్న పనన్నారు. లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు పెట్టినా సమస్యలు తప్పవన్నారు.

ఈవిషయాన్ని ఇలాగే వదిలేస్తే మున్ముందు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని హెచ్చరించారు. రోజూ ఐదువేల మందికిపైగా ప్రయాణీకులు, ఐదు లక్షలకు పైగా ఆదాయంతో కాజీపేట విజయవాడ జంక్షన్ల మధ్య ముఖ్య స్టేషన్ గా మహబూబాబాద్ విరాజిల్లుతోందని తెలిపారు. ఇంత రద్దీవున్న స్టేషన్లో మౌలికసదుపాయాల కల్పన పక్కాగా ఉండాల్సినా కూడా అధికారులు సరైన ప్రణాళికతోముందుకు పోవడంలేదని ఆరోపించారు. అదేవిధంగా ఇంతపెద్ద స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కూడా ఇంకోటి నిర్మించాలని సూచించారు.

మూడోలైన్ పూర్తయితే పార్కింగ్ ప్లేస్ పోను రాకపోకలకు ఇబ్బంది అయ్యే అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి క్లబ్ పక్కనుండి కూడా స్టేషన్ కు గేట్ నిర్మిస్తే శ్రీనివాస సెంటర్లో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుందన్నారు.

గతపదేళ్ల కాలంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు నడుమ సరైన సారూప్యత లేకపోవడంతో అనుకున్న అభివృద్ధి జరగలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 56కోట్ల కేంద్ర నిధులు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇస్తే వినియోగించుకోలేని ఆశక్తత గత పాలకులదని ఎద్దేవాచేశారు. మరో ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు లాస్ట్ గేట్, సూర్య టాకీస్ దగ్గరి గేట్ ను తెరిస్తేనే ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే మానుకోట రైల్వే కష్టాలు ఎప్పుడో తీరేవన్నారు. ఈసమస్యపై ఎమ్మెల్యే మురళీ నాయక్ హైదరాబాద్ లోని రైల్వే అధికారులతో చర్చలు జరుపుతున్నారన్నారు.

ఏదేమైనారైల్వేఅధికారులువాస్తవపరిస్థితులకనుగుణంగా ప్రతిపాదనలు పంపి అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు.

అదేవిధంగా ఈప్రాంతంలో పీరియాడికల్ ఓవర్ హెూలింగ్ (పివోహెచ్) నిర్మాణానికి ఎంపీ ఎమ్మెల్యేలుతీవ్రంగా కృషిచేస్తున్నానన్నారని తెలిపారు. దీనిద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు.

ఇంకా ఈకార్యక్రమంలో సాయికిరణ్ నేత, జక్కు శంతన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక సాధికారత కార్యక్రమం

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 22: బాలిక సాధికారత అనే కార్యక్రమాన్ని శనివారం రోజునటేకుమట్లప్రాథమికపాఠశాలలోనిర్వహించారు , కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమా, తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ వరలక్ష్మి, మంచిర్యాల జిల్లా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రీతి పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇబ్బందులు ఎదురైతే షీ టీం ను ఎలా సంప్రదించాలని, మహిళల భద్రత, పిల్లల భద్రత గురించి, చట్టాల గురించి, ఆహారం ఆరోగ్యంగురించివివరించారు,పాఠశాలప్రధానో పాధ్యాయులు ఉమారాణి మాట్లాడుతూ

ఇలాంటి విషయాలపై విద్యార్థులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా అవగాహన ఉండాలన్నారు,



విద్యార్థుల ఆరోగ్యం భద్రత మన చేతుల్లోనే ఉంటుందనివిపత్కరపరిస్థితుల్లోఎలా స్పందించాలని, ఎవరైనాస్పందించాలనిఅనేవిషయాలపై విద్యార్థులకు



తల్లిదండ్రులకు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఏఎన్ ఎం, జిఎన్ఎమ్ లు పాల్గొన్నారు

# రామాలయంలో మాయమవుతున్న లడ్డూలు

జనసముద్రం ఫిబ్రవరి 22

బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

రామయ్య దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాచలం వస్తారు. మాఘమాసం కావడంతో భక్తుల సంఖ్య అధికంగా ఉంటో%శీ%ది.

భద్రాద్రి కి వచ్చిన భక్తులు పుణ్యగోదావరి నదిలో స్నానాలు చేసిఅటు పిమ్మట శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారు.

అనంతరం స్వామివారి ప్రసాదాలు పులిహోర చక్కర పొంగలి లడ్డు మొదలగునవి కొనుగోలు చేసి ఆలయంలో కూర్చుని ప్రసాదాలు భుజిస్తారు.

ముఖ్యంగా లడ్డు ప్రసాదం అధికంగా కొనుగోలు చేసి తమ బంధుమిత్రులకు కూడా పంచి పెట్టడానికి తీసుకువెళ్తారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బంద తమ చేతివాటంతో గతంలో కూడా స్వామివారిలడ్డూలు మాయంకావడం జరిగింది. కొన్నిసార్లు

లడ్డూలు చెడిపోయి పా రవేసిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఇప్పుడు కొత్త ఎత్తుగడలతో చెత్తను తొలగించే సంచులలో స్వామివారికళ్యాణం లడ్డూలు, చిన్న లడ్డూలు వందల సంఖ్యలో చెత్త సంచుల



ద్వారామాయం చేసి భక్తులకు విక్రయిస్తూ పట్టుబడ్డటం జరిగింది. ఈ సందర్భంగా లడ్డు కౌంటర్ బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఔట్సోర్సింగ్ సిబ్బందని రిక్రూట్ మరియు ఇతర పనులకు టెంపరరీ సిబ్బందిని నియమించేకాంట్రాక్టర్లు లాంగ్ స్టాండింగ్ కావడంతోఇటువంటిఅవకతవకలుజరుగుతున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. గుత్తేదారుల నియామకం లో జాగ్రత్త వహించి నట్లయితే భగవంతుని సొమ్ముకు రక్షణ ఉంటుందని భక్తులు కోరు తున్నారు.



# కామన్ మెన్ తో బిజినెస్మెన్ల పోటీ సమాజ సేవను గుర్తించండి







**- స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న సంఘసంస్కర్తగా గెలిపించాలని కోరుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

కామన్ మెన్ తో బిజినెస్మేన్లు పోటీ లో ఉన్నారని, సంఘసంస్కర్తగా సమాజ సేవను గుర్తించండి అని స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న తనను ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ ట్రస్మా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టపద్రుడా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా ట్రస్మా సంఘంలో తన వంతు విధులు నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలను పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరిగింది.

విపత్కర పరిస్థితులలో ఉన్న ప్రైవేట్ విద్యారంగంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆపత్కార భృతి మూడు నెలలు రాష్ట్ర మొత్తంలో రెండున్నర లక్షల ఉపాధ్యాయులకు 2000 రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని చొప్పున అందజేయడం జరిగిందన్నారు. మానవయ్య విలువలను పెంపొందించడానికి స్థాపించిన ప్రజ్ఞా సంస్థకు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశానని ప్రజ్ఞా వికాస్, ఇతర సంస్థలతో కలిపి పట్టభద్రుల వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. సేవా కార్యక్రమంలో భాగంగా 2000 మంది విద్యార్థులకు జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలలో ఫ్లీజ్ రాయికి ఉచితంగా అడ్మిషన్లను ఇప్పించాను. కలమడుగు పాఠశాలను దత్తత తీసుకొని గత పది సంవత్సరాలుగా ప్రతి విద్యార్థినికి ఉచితంగా రాత పుస్తకాలు అందించాను అదే విధంగా పాఠశాలకు త్రాగునీటి సదుపాయం కోసం ఆరో ప్లాంట్లను ఇప్పించాను. 3000 మందికి పైగా విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలను గుర్తించడం జరిగింది. విద్య హక్కు చట్టం ప్రకారం 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి చేస్తాను. మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 ద్వారా వేతనాలు అందజేసి కారుణ్య నియామకాలు చేపట్టేలా కృషి చేస్తానన్నారు. గురుకుల టీచర్స్ కి మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ, 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి,ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం, ఉద్యోగ భద్రత కల్పించి వారికి సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి,కేజీబీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్, రెగ్యులరైజ్ చేసేలా కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో చిన్న డి ఏ మరియు పీఆర్సీ లను అమలు అయ్యేలా కృషి , సి.పి.ఎస్ రద్దు కొరకు కృషిచేసి ఓ.పి.ఎస్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానన్నారు. 41 సి.ఆర్.సి. సి చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తాను. జూనియర్ లాయర్స్కిస్టిఫండ్ వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. ప్రైవేటి పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది, జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరుకు ప్రయత్నిస్తాను. అసంఘటితముగా ఉన్న అన్ని రంగాల ప్రైవేట్ ఉద్యోగుల కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇప్పించుటకు కృషి చేస్తాను. ప్రైవేట్ ఉద్యోగులందరికీ 61 సంవత్సరాలు పూర్తయిన వెంటనే జీవన భృతి పెన్షన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వాన్ని ఒప్పిస్తాను.

అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి అందేలా చూస్తాను. కి కృషి చేస్తాను మరియు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటాను అర్హులైన నిరుద్యోగులందరికీ వివిధ వృత్తి విద్య కోర్సులలో కంప్యూటర్ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తాను అని తెలియజేశారు.

నిరుద్యోగుల కొరకు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేసేలా కృషి చేస్తాను ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను సూచించేవిధంగా ఉద్యోగ క్యాలండర్ రూపకల్పనకు కృషి చేస్తానన్నారు. ప్రతి జిల్లా మండల కేంద్రాలలో ఉన్న లైబ్రరీల బలోపేతానికి కృషి,వివిధ వ్యాపారాలకుమరియుచిన్నమధ్యతరహాపరిశ్రమలకు ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ సబ్సిడీతో దీర్ఘ మధ్యకాళిక రుణాలు మంజూరు చేయిస్తాను అని అన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతన సవరణ ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి,న్యాయవాదుల వైద్యుల, బ్యాంకు ఉద్యోగుల, సింగరేణి ఉద్యోగుల, కార్మికుల, ఆర్టీస్ ఉద్యోగుల, మున్సిపాలిటీ ఉద్యోగుల,వ్యాపారుల మరియు వివిధ రంగాలలోని వారి సమస్యల పరిష్కారానికి కృషి,విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టి పక్కా ప్రణాళికలతో నాణ్యమైన నైపుణ్యమైన విలువలతో కూడిన విద్య అందేలా శాయాశక్తుల కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఎన్నికల్లో గెలిచేందుకు కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఎన్నికల అధికారికి ఫిర్యాదు సైతం చేస్తామని తెలిపారు. బిజినెస్మేన్లుగా ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా బిజినెస్మేన్ గానే వ్యవహరిస్తారని సర్వీస్మెన్ గా పనికిరారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు గమనించి సేవ చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తనను ఆశీర్వదించి సీరియల్ నెంబర్ 47 లో ఉండే యాదగిరి శేఖర్ రావు పేరు ముందు అంకెల్లో ఒకటి రాసి మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయ సింహా గౌడ్, జిల్లా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నరసింహారావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, నారా గౌడ్, పాఠశాల శ్రీనివాస్, నగేష్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగులగూడెం ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమం.







జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22
డోర్నకల్ డివిజన్

మోదుగులగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగాలో నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులుగా శనిగచెర్ల నందిత, ఎంఈఓ వల్లపు శశాంక్ మరి కొంతమందివిద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులు బోధన చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సత్యనారాయణ హాజరై ఈరోజు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి మల్లయ్య, ఉపాధ్యాయులు వెంకన్న ,శ్రీనివాస్ ,లక్ష్మీ దుర్గ సరిత, రజియా బేగం, శైలజ కావ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం




చొప్పదండి
(జనసముద్రం న్యూస్):

చొప్పదండి కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కవి, సామాజికవేత్త సామల కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని సూచించారు. ఆ తరువాత కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశార్థిక అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని దేశంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంలో విద్యార్థులే కీలకమని, అందుకే తమకు ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్స్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం స్వప్న, జగన్, కృపాకర్, రాజేశం, మౌనిక, రేఖ, అనూష, సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# యువతలో నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంగా టాస్క్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ నాలెడ్జ్ (టాస్క్) శిక్షణతో యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ సాధనకు మార్గాన్ని సులువు చేయడమే లక్ష్యంగా టాస్క్ ముందుకు సాగుతుందని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రాణి అన్నారు. ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో 21 సెంచరీ ట్రాన్ఫరబుల్స్కిల్స్ అంశంపై మూడు రోజుల పాటుజరిగిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ తరగతులకు కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టాస్క్ నుంచి కార్పొరేట్ ట్రైనర్ రమా మనోజ్ హాజరై విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ద్రవ్య నిర్వహణ, సాంకేతికత అన్వెయించుకోవటం, టీం వర్క్ వంటి పలురకాల అంశాలపై యాక్టివిటీస్ చేయిస్తూ ప్రయోగాత్మక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో ఆర్డినేటర్ షేక్ ముజీబ్, అధ్యాపకులుసయ్యద్జావేద్అలి,నసీర్,దేవన్న,నవీన్, రాజ్కుమార్ పాల్గొన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు

**-కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సరిపడ యూరియా అందించాం**
**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

యూరియా కోసం రైతుల పడిగాపులు యాసంగి పూట యూరియా కష్టాలు తీవ్రమయ్యాయి. రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.

ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేమితో సొసైటీల వద్ద రోజంతా పడిగాపులు పడుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం.. అధికారుల పట్టింపులేమితో సొసైటీల వద్ద రోజంతా పడిగాపులు పడుతున్నా ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో రైతులు ఉదయాన్నే సొసైటీల వద్దకు పరుగులు తీస్తూ ఆందోళనకు గురవుతూ రోజంతా సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నా కూడా బస్తాలు దొరక్క గురువారం పలు జిల్లాల్లో రైతులు ఆందోళనకు దిగారు. రైతులకు సరిపడా ఎరువులు లేకపోవడంతో సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ఎదుట రైతులు నిరీక్షిస్తున్నారని, అందరికీ ఎరువులు అందకపోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. పీఏసీఎస్ గోదాం వద్ద ఆధార్, పాస్బుక్ జిరాక్స్లతో రైతన్నలు బారులు దీరాల్సి వస్తున్నదని,

మళ్లీ పాతకాలం వలే ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రైతులను ఇబ్బందులుకు గురి చేస్తే తప్పకుండా బిఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తామని అయన అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి.22)జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో మడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆరోగ్య పరిస్థితి బాగాలేక మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరామర్శించి ఇలియాస్ మహమ్మద్ రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పక్కిర్ కొండల్ రెడ్డి,ఎర్ర శ్రీరాములు,మాజీ ఉపసర్పంచ్ విట్టల్ వెంకటేష్,సల్ల పాండు,పల్లెపాటి రవికుమార్,పల్లెపాటినరేందర్,మడిపల్లికృష్ణ,శ్రావణ్,చిగురుపల్లిశ్రీనివాస్,పబ్బుల నరసింహ,కుకునూరి మహేందర్, పల్లెపాటి రాజలింగం,శివ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ నే గెలిపించండి



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలిపించండి అంటూ ఉట్నూరు మండలంలోని శనివారం దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి ఉట్నూర్ పట్టణంలోని పలుచోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల ఇన్చార్జి నేతవత్ రవీందర్ మాట్లాడుతూ చట్టసభలలో విద్యావంతుల సమస్యలను పరిష్కరించడానికి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.22)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 22
చిన్న శంకరంపేట మండలం,మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం మదూర్ లోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఆదివారం మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని, ఆ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని చెన్నైయ పల్లి, వెంకటరావుపల్లి, మదూరు గ్రామాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిచిపోతుందని విద్యుత్ శాఖ ఏఈ దినకర్ తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram